

www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

గురువారం 14, నవంబర్ 2024 పేజీలు: 04

## ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు వారికే



# కేటాయించాలి




- అన్ని విభాగాలలో ఆర్ఓఆర్ పాటిస్తూ ఉద్యోగుల పదోన్నతులు, నియామకాలు చేపట్టాలి
- జిల్లాలో అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం
- ఎస్సీ ఎస్టీ కేసుల పరిష్కారంలో సత్వర చర్యలు చేపట్టాలి
- రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య

మహబూబాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 13:

ఎస్సీ, ఎస్టీ కేసుల పరిష్కారంలో అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని, 15 రోజుల్లో పరిష్కరించి వాటి నివేదిక అందజేయాలని తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో భూ, అట్రాసిటీ సమస్యలపై రెవెన్యూ, పోలీస్, సాంఘిక సంక్షేమ, రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, సాంఘిక సంక్షేమ శాఖ, మిగతా 2లో..

## ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను శ్రద్ధతో అమలు చేయాలి

- ప్రశాంతంగా గ్రూప్3 పరీక్షలు నిర్వహించాలి
- కొనుగోలు చేసిన ధాన్యం ఎప్పటికప్పుడు మిల్లులకు, గోదాములకు తరలించాలి
- నిర్ణీత సమయంలో సర్వే పూర్తి చేయాలి: సీఎస్

2 లో



బాల్య వివాహాలపై విద్యార్థినులకు

## అవగాహన సదస్సు

- బాల్య వివాహాలు చేయుటకు ప్రయత్నిస్తే సమాచారం ఇవ్వాలని పోలీసుల సూచన

వివరాలు 02లో..

## వర్ధన్నపేట మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో అతిథులుగా

# పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

### వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు

ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు, నవంబర్ 13

వర్దనపేట మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవా మహోత్సవంలో ముఖ్య అతిథులుగా పాల్గొని,మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన నరకుడు వెంకటయ్య,వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించి, శుభాకాంక్షలు తెలిపిన వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు మిగతా 2లో..



నేటి ఫోకస్ న్యూస్
గురువారం 14, నవంబర్ 2024





# ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు వారికే కేటాయించాలి

(మొదటిపేజీ తరువాయి..)

డిఆర్‌డిఓ జడ్పీ సీఈవో, ట్రైబల్ వెల్ఫేర్, సంక్షేమ గృహాల శాఖల మున్సిపల్, వైద్య ఆరోగ్యశాఖ, విద్యాశాఖ, స్త్రీ శిశు సంక్షేమ, అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. అంతకుముందు కాన్ఫరెన్స్ హాలులో ప్రజా కవి కాళోజి నారాయణరావు వర్ధంతి సందర్భంగా కాళోజి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, చిత్రపటాలకు పూలను జల్లి అంజలి ఘటించారు. సమావేశానికి వచ్చిన రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, మొక్కను అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా పరిధిలో నమోదైన అట్రాసిటీ కేసులు, వాటి పురోగతి వివరాలను. జిల్లా ఎస్పీ, కమిషన్ ఛైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన పలు భూ సమస్యలు, అట్రాసిటీ కేసుల గురించిన వివరాలను కమిషన్ ఛైర్మన్ దృష్టికి తీసుకువెళ్లారు. భూ సమస్యలు, అట్రాసిటీ కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులు ఛైర్మన్ ను కోరారు. ఈ సందర్భంగా భూ వివాదాలకు సంబంధించిన కేసులు, అట్రాసిటీ కేసుల పరిష్కారం ఎన్ని రోజుల్లో జరుగుతుందని తొర్రూరు మహబూబాబాద్, ఆర్డీవోలు, గణేష్ కృష్ణవేణి,పోలీస్ అధికారులను ఛైర్మన్ అడిగి తెలుసుకున్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల్లో ఎంతమంది బాధితులకు పరిహారం అందిందని వివరాలను జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి నర్మదను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యలిమాట్లాడుతూ...ఎస్సీ ఎస్టీ కేసుల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలన్నారు. త్వరితగతిన కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో దళితుల భూమి సమస్యకు సంబంధించి వారం రోజుల్లో నివేదిక ను తమకు అందజేయాలన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలను తప్పనిసరిగా నిర్వహించాలని అన్నారు. అదేవిధంగా ప్రతి నెల చివరి వారంలో సివిల్ రైట్స్ డే తప్పకుండా నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ కు సూచించారు. గ్రామాలలో నిర్వహించే సివిల్ రైట్స్ డే కు అన్ని కులాలు హాజరయ్యేలా అధికారులు చూడాలన్నారు. సివిల్ రైట్స్ డే నిర్వహణ కు సంబంధించి సంవత్సర కాలానికి తహసీల్దార్, ఎస్హెచ్ఓ కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలన్నారు. సివిల్ రైట్స్ డే అవగాహన కార్యక్రమాల్లో భాగంగా భూ సమస్యలు, మూఢనమ్మకాలు, తదితర సామాజిక అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల బాధితులకు పరిహారం అందే విధంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు. భూముల సమస్యలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుని ఎస్సీ ఎస్టీలకు న్యాయం చేయాలన్నారు. బాధిత ఎస్సీ ఎస్టీలకు కమిషన్ అండగా నిలుస్తుందన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం అందరికీ అండగా ఉంటుందన్నారు. అదేవిధంగా వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యేందుకు ఎస్సీ ఎస్టీ స్టడీ సర్కిల్స్ లో నెలకొన్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. మెస్ చార్జీలు పెంచినందుకు ముఖ్యమంత్రికు ధన్యవాదాలు. ఎస్సీ ఎస్టీ కేసులు పెండింగ్ లో ఉండకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ రాజ్యాంగబద్ధ కమీషన్ అని పేర్కొన్నారు. వివిధ సమస్యలపై పోలీస్ స్టేషన్లకు వచ్చే ఎస్సీ ఎస్టీల సమస్యలను పోలీసులు ఓపికగా వినాలన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వము, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్నేహపూర్వక పోలీసింగ్ ను అమలు చేస్తున్నారని అన్నారు. అట్రాసిటీ కేసులు పెండింగ్లో ఉండకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. ఎస్సీ ఎస్టీ కేసుల్లో కేసు తీవ్రతను దృష్టిలో ఉంచుకొని చర్యలు తీసుకోవాలని, ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలతోనే ఎస్సి, ఎస్టి లకు సంబంధించిన భూవివాద సమస్యలు, అట్రాసిటీ కేసులకు పరిష్కారం లభిస్తుందని, జిల్లాలోని యువత మాదకద్రవ్యాలకు బానిసలు కాకుండా చదువుపై ఆసక్తి కలిగేందుకు అవగాహన కల్పించాలని, జిల్లాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని, ఎస్సీ ఎస్టీల భూములను కబ్జాలు కాకుండా పరిరక్షించాలని, పరిశ్రమల శాఖ పెండింగ్లో ఉన్న పథకాల అమలు పెండింగ్ ప్రాజెక్టుల కోసం ముఖ్యమంత్రి 1000 కోట్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని, అందుకు సంబంధించిన చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు.

కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, మాట్లాడుతూ జిల్లాలో నమోదైన కేసులపై తహసీల్దారుల నుండి ప్రాథమిక నివేదికలు అందాయని, వాటిపై 15 రోజులలో సమగ్ర నివేదికను కమిషన్ కు అందజేస్తామని, జిల్లాస్థాయిలో వసతి గృహాల నిర్వహణ, విద్యా, వైద్యం అన్ని విభాగాలకు సంబంధించి ప్రత్యేక చర్యలు తీసుకుంటూ, ఎస్సీ,ఎస్టీల సంక్షేమం కోసం ప్రభుత్వం సూచనల మేరకు అన్ని చర్యలు తీసుకుంటామని, ఎస్సీ,ఎస్టీ కేసుల పరిష్కారం తదితర అంశాలకు సంబంధించి వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో,తొర్రూరు, మహబూబాబాద్ ఆర్డిఓ గణేష్, కృష్ణవేణి, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు నునావత్ రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మీనారాయణ, జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు, గుండాల నరసయ్య, కే.సంజీవరావు, పి సుధాకర్, గుగులోతు కిషన్ నాయక్, పి.అశోక్ కుమార్, అడిషనల్ ఎస్పీ చేన్నయ్య, జెడ్పి సీఓ పురుషోత్తం, డిఆర్డిఓ మధుసుదన్ రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, డిహెచ్ఓ మరియన్న, సిపిఓ సుబ్బారావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నరసింహస్వామి, డిపిఓ హరిప్రసాద్, వివిధ శాఖల అధికారులు, తహసీల్దార్లు, ఎస్సీ ఎస్టీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## వర్ధన్నపేట మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో అతిథులుగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

(మొదటిపేజీ తరువాయి..)

హనుమాండ్ల యశశ్విని ఝాన్సీ రేడ్డి వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ రాష్ట్ర ఎస్టీ ఏస్సీ సేల్ చైర్మన్ ప్రితం కుమార్ డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు ఈ సందర్భంగా పాలకుర్తి ఎంమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రెడ్డీ మాట్లాడుతూ.. పార్టీలో కష్ట పడేవారికి తగిన గుర్తిపు ఉంటుంది అని, నూతనంగా నియమి తులైన సభ్యులదరికి శుభాకాంక్షలు తెలిపారు, ఇల్లంద వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు ,రైతులతో సమన్వయంతో ముందుకు సాగి వారి సమస్యలు పరిష్కరించి,రైతుల ఆర్థిక అభివృద్ధికి పాటుపడలని తెలిపారు,మార్కెట్లో రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించి,దళారుల వ్యవస్థ లేకుండా చేయాలనీ అనీ,రైతును రాజుగా మార్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక పథకాలు ప్రవేశపెట్టారన్నారు,చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసి రైతుబంధువ సర్కార్‌గా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షాన నిలిచింది,ఇల్లంద వ్యవసాయ కమిటీని ఆదర్శవంతమైనదిగా తీర్చిదిద్దానన్నారు. సమావేశంలో ఎమ్మెల్యేలతో పాటు.. నియోజకవర్గ నాయకులు, బ్లాక్ మండల పార్టీ అధ్యక్షులు, యూత్ నాయకులు, రైతులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై విద్యార్థినులకు అవగాహన సదస్సు

ఫోకస్ న్యూస్ ప్రతినిధి, (స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి)–నవంబర్13:

వికారాబాద్ జిల్లా మోమిన్ పేట లోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 6 వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థినులకు మోమిన్ పేట పోలీస్ సిబ్బంది సూచనలు ఇవ్వనైనది. అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పుండరీకము మాట్లాడుతూ.. సమాజంలో పెరిగిపోతున్న సైబర్ నేరాల పట్ల, ఆర్థిక నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని, ఒక వేళ మీ తల్లిదండ్రులు మీ అన్న అక్కలు సైబర్ నేరాలలో డబ్బులు కోల్పోయినచో వెంటనే టోల్ ఫ్రీ నంబర్ (1930 ) కు ఫోన్ చేసి పూర్తి వివరాలు తెలపాలని సూచించినారు. అపరిచిత వ్యక్తులకు ఆడవారు తమ వ్యక్తిగత ఫోన్ నెంబర్లు ఇవ్వవద్దని, ఆడపిల్లలు, విద్యార్థులు ఏ సమయంలోనైనా పోకిరీలు వేధించినచో డయల్ 100కు సమాచారం ఇవ్వాలని, బాల్య వివాహాలు చేసేందుకు యత్నించినా సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో మోమిన్‌పేట పోలీసు హెడ్ కానిస్టేబుల్ బలరాం, కానిస్టేబుల్స్ శ్రీశైలం, మల్లేశం పాల్గొన్నారు, మోమిన్ పేట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్ ఉపాధ్యాయులు, టీచర్స్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను శ్రద్ధతో అమలు చేయాలి

మహబూబాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)–నవంబర్ 13:

ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను ప్రత్యేక శ్రద్ధతో అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు.బుధవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి , తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్ రెడ్డి తో కలిసి వేసి నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ లో సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, గ్రూప్ 1పరీక్షలు మాదిరిగానే నవంబర్ 17, 18న జరిగే గ్రూప్ 3 పరీక్షల పక్కాగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సిఎస్ కలెక్టర్లను ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ప్రశ్న పత్రాలు, ఓఎంఆర్ షిట్ల తరలింపు, పరీక్షా కేంద్రాల వద్ద అభ్యర్థుల చెక్ చేసేందుకు అవసరమైన సిబ్బంది ఏర్పాటు తదితర అంశాలను పరిగణలోకి తీసుకుంటూ ప్రశాంతంగా గ్రూప్ 3 పరీక్షలు నిర్వహించాలని సిఎస్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు 12.86 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా 7.2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం తరలించామని, మరో 5.6 లక్షల మెట్రిక్ టన్నుల దానం కొనుగోలు కేంద్రాల వద్ద ఉందని అధికారులు తెలిపారు. జిల్లాలో ప్రతిరోజు కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం,ధాన్యం కొనుగోలు, ధాన్యం తరలింపు అంశాలను పరిశీలించాలని సీఎస్ తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో సన్న వడ్లు కొనుగోలు సమయంలో జాగ్రత్తలు పాటించాలని, దొడ్డు వడ్లు కల్వకుండా చూడాలని అన్నారు. ధాన్యం డబ్బులు చెల్లింపులకు ఆలస్యం అవుతుందని ఫిర్యాదులు వస్తున్నాయని, ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే వివరాలను ఓపిఎంఎస్ లో నమోదు చేయాలని, వివరాలు నమోదు చేసిన ,48 గంటలు వ్యవధిలో నగదు చెల్లించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో సీ.సీ.ఐ. ద్వారా 76 వేల మెట్రిక్ టన్నులో పత్తి కొనుగోలు చేశామని అన్నారు. ప్రస్తుత సీజన్ లో దాదాపు 25 లక్షల మెట్రిక్ టన్నుల పంట వస్తుందని అంచనా ఉందని అన్నారు. జిన్నింగ్ మిల్లులతో ఉన్న సమస్య పూర్తయిందని, కలెక్టర్లు పత్తి పంట కొనుగోలు పై సైతం శ్రద్ధ వహించాలని, 300 పైగా పత్తి పంట కొనుగోలు కేంద్రాలు రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించామని అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియ రాష్ట్రంలో ఇప్పటి వరకు 21% పూర్తి చేసామని తెలిపారు.నిర్ణీత సమయంలో సర్వే పూర్తి చేయాలని, ప్రతి కుటుంబం వివరాలు పక్కాగా సేకరించాలని అన్నారు. సర్వే వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేసేందుకు అవసరమైన మేర కంప్యూటర్ సిస్టంలను సిద్ధం చేయాలని అన్నారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ, గ్రూప్ 3 పరీక్షల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 1401 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేశామని, 5 లక్షల 36 వేల 395 మంది అభ్యర్థులు పాల్గొంటున్నారని తెలిపారు. పరీక్ష హాల్ లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్ష కేంద్రాలకు చీఫ్ సూపరింటెండెంట్ మినహా ఎవరికి సెల్ ఫోన్ అనుమతి లేదని, ఎవరు ఫోన్ తీసుకొని రావద్దని అన్నారు. పరీక్షా కేంద్రం పరిసరాలలో 144 సెక్షన్ అమలు చేయాలని, జిరాక్స్ షాపులు మూసివేయాలని సూచించారు. పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులను ఉదయం సెషన్ లో 8.30 నుంచి, మధ్యాహ్నం సెషన్ లో 1.30 నుంచి అనుమతించడం జరుగుతుందని, పరీక్ష కేంద్రాల గేటు ఉదయం 9.30 గంటలకు, మధ్యాహ్నం 2.30 గంటలకు మూసి వేస్తామని, దీని తర్వాత పరీక్ష కేంద్రాలకు ఎవరిని అనుమతించడం జరగదని, ఈ అంశాన్ని అభ్యర్థులకు చేరేలా విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.

# టీటీడీ కళాశాలలో కార్తీక మాసం ప్రత్యేక పూజలు

**కళాశాల అభివృద్ధి, లోకకళ్యాణం కోసం ప్రతి సంవత్సరము కార్తీక మాసంలో ప్రత్యేక హెూమాలు**

**కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన్న ప్రతాప్**

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ నవంబర్ 13:



న్యూ బోయిన్ పల్లి ఓల్డ్ ఎయిర్ పోర్ట్ రోడ్ లోని తిరుమల తిరుపతి దేవస్థానములచే నిర్వహించబడుతున్న శ్రీ వెంకటేశ్వర వేదాంతవర్ధిని సంస్కృత కళాశాలలో, క్షీరాబ్ధి ద్వాదశిని పురస్కరించుకొని మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకము, సుదర్శన హెూమము మరియు తులసీ కళ్యాణ సహిత సత్యనారాయణ వ్రతము నిర్వహించడం జరిగిందని, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ అన్నారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జంపన్న ప్రతాప్ మాట్లాడుతూ... కళాశాల అభివృద్ధి, లోకకళ్యాణం కోసం ప్రతి సంవత్సరము కార్తీక మాసంలో వచ్చే క్షీరాబ్ది ద్వాదశికి కళాశాల విద్యార్థులు అధ్యాపకులు అందరూ కలసి సామూహికంగా పూజా కార్యక్రమం మరియు వన సమారాధన నిర్వహించటం ఆనవాయితీగా వస్తున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధాన ఆచార్యులు డాక్టర్ బానోత్ సురేందర్ దంపతులు, మరియు హెడ్మాస్టర్ కిషన్ దంపతులు, లంకా సుబ్రహ్మణ్యేశ్వర శర్మ దంపతులు, కళాశాల విద్యార్థులు మరియు అధ్యాపకులు కార్యాలయ సిబ్బంది, పూర్వ ఆచార్యులు, పూర్వ విద్యార్థులు, అందరూ కలసి సామూహికంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.



# భవిత జూనియర్ కళాశాల విద్యార్థులకు వినియోగదారుల అవగాహన సదస్సు

ఫోకస్ న్యూస్ ప్రతినిధి (సదాశివపేట్ టౌన్) నవంబర్ :13



సదాశివపేట పట్టణంలోని భవిత జూనియర్ కళాశాలలో విద్యార్థులకు వినియోగదారుల అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో విద్యార్థులకు పలు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులు కూన వేణు, విజయ్ కుమార్ మాక్యం కన్స్యూమర్ ఫోరం మెంబర్, అమృత శ్రీ జిల్లా ఫుడ్ సేఫ్టీ కంట్రోలర్, అనిల్ కుమార్ జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతోపాటు సాధారణ చట్టాలపై అవగాహన కలిగి ఉండడం ఎంతైనా అవసరమని అన్నారు. విద్యార్థులు నిత్య జీవితంలో చిన్న చిన్న సమస్యలు ఎదురుకాకుండా ఉండటానికి, ఒకవేళ సమస్యలు వస్తే వాటిని అధిగమించడానికి చట్టాలు తోడ్పడతాయని సూచించారు. సమాచార హక్కు చట్టం, పలువాహనాలు చట్టం, బాల కార్మిక నిర్మూలన చట్టం, బాల్యవివాహాల నిరోధక చట్టం, న్యాయ సేవ సహాయం పై పలు చట్టాల పైన విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు అందరూ చట్టాలను గౌరవిస్తూ అవసరమైతే తోటి వారికి తెలియజేస్తూ సమాజానికి ఆదర్శవంతంగా ఉపయోగకరంగా ఉండాలని సూచించారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడపకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో భవిత కళాశాల కరస్పాండెంట్ బాలరాజు, కళాశాల డైరెక్టర్లు మధుకర్ రెడ్డి, రాజు కళాశాల లెక్చరర్లు, శ్రీ సాధన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీరంగం రవి, శ్రీ సాధన కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# పండాల వారి వివాహవేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు

సదాశివపేట్ ( టౌన్) నవంబర్ : 13

సదాశివపేట పట్టణంలోని శ్రీ బాలాజీ గార్డెన్స్ లో జరిగిన శ్రీమతి. శ్రీ. పండాల శారద, జగన్నాథం ల ద్వితీయ కుమార్తె అయిన భాగ్యశ్రీ, బొగుడ మంగమ్మ, శివ కుమార్ గార్ల జేష్ఠ పుత్రుడు అయిన మురళీల వివాహవేడుకల్లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఇట్టి కార్యక్రమంలో మాలె శ్రీనివాస్, చీలం సురేష్, జగదీశ్వర్ పంతులు, బాంచ సతీష్, మేకల సంగమేశ్వర్, నెల్లి కృష్ణ, పొన్న రాములు, ప్రింటింగ్ ప్రెస్ రవి, మరియు పి.ఎం.ఆర్ యువసేన నాయకులు రాగం అనిల్, తాలెల్మ రాము, నల్ల ఆనంద్, సోమ శంకర్, అఖిల్, నరేష్ మొదలగు వారు పాల్గొన్నారు.

# మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ నవంబర్ 13

మహారాష్ట్ర శాసనసభ ఎన్నికల ప్రచారంలో అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ యావత్ మహల్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బాలసాహెబ్ మాగ్లేకర్తో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నరు యావత్ మాల్ నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జి ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ. పాల్గొని యావత్ మాల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గ్రీతి గాంధీతో సమావేశమై నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో మరియు ఎన్నికల విస్తృత ప్రచారంపై చర్చించడం జరిగింది. పోలింగ్ సమయం దగ్గర పడుతున్న సందర్భంగా నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే గుత్తి గాంధీ గారితో కలిసి గెలుపే లక్ష్యంగా ప్రణాళిక చేస్తున్నరు యావత్ మాల్



నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలిపి లక్ష్యంగా మమ్మురంగా కొనసాగుతున్న ఎన్నికల ప్రచారం. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బాలా సాహెబ్ గెలుపుతోనే నియోజకవర్గ అభివృద్ధి చెందుతుంది, అదేవిధంగా నీరు పేద కుటుంబాలకు ఇందిరమ్మ రాజ్యముతో అనేక రకాల లబ్ధి చెందుతుందని తెలియజేశారు. అందుకోసమే నియోజకవర్గ ప్రజలందరూ తమ అమూల్యమైన ఓటును కాంగ్రెస్ పార్టీ గుర్తు చేయి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిలను వివరించాలని తెలియజేయడం జరిగినది.

# నేటి నుంచి 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవములు

మహబూబాబాద్(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 13

నేటి నుంచి 20-11-2024 వరకు జిల్లా కేంద్ర గ్రంథాలయము,మహబూబాబాద్ నందు నిర్వహించుచున్నామని, వారోత్సవములను పురస్కరించుకొని కళాశాల,పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు చిత్రలేఖనము,వ్యాసరచన పోటీ,వక్తృత్వ పోటీ, పాటల పోటీ రంగోలి పోటీ వంటి వివిధ అంశములపై నిర్వహించు పోటీలలో కళాశాల, పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొనవచ్చునని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీలత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ కళాశాల,పాఠశాల నుండి పోటీలకు అనగా ఒక్కొక్క పోటీకి ఆరుగురికి తక్కువ కాకుండా విద్యార్థులను ఎంపిక చేసి తమ కళాశాల, పాఠశాలకు సంబంధించిన వారిని ధృవీకరణ పత్రం ఇచ్చిపంపవలెనని.వ్యాసరచన, వక్తృత్వ పోటీలు తెలుగు,ఇంగ్లీషు భాషలలో నిర్వహించబడునని పైపోటీలలో పాల్గొనే విద్యార్థినీ, విద్యార్థులు పోటీలు జరుగు తేదీలలో పోటీ సమయమునకు ఒక గంట ముందుగా తమ పేర్లను తప్పకుండా కార్యాలయములో రిజిష్టర్ చేయుంచుకొనవలేనన్నారు. పోటీలలో పాల్గొని విజేతలైన వారికి సంబంధించిన ప్రశంసా పత్రము బహుమతులు తేది.20-11-2024 ముగింపు సందర్భముగా ముఖ్య అతిధిచే అందజేయబడునని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.

# మంత్రి కొండా సురేఖను కలసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

హనుమకొండ(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 13

పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి బుధవారం మంత్రి కొండా సురేఖను రామ్ నగర్ లోని



వారి నివాసంలో కలిశారు. నవంబర్ 15న కార్తీక పౌర్ణమి పండుగను పురస్కరించుకుని పాలకుర్తి సోమేశ్వరాలయంలో దక్షిణ భారతదేశం లో మూడో ఆఖ%శీ%డ జ్యోతి,కార్తీక దీపోత్సవ వేడుకలకు రావాలని మంత్రి సురేఖను కోరారు. అనంతరం పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాల పై ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మంత్రితో చర్చించారు.

# ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 13



పట్టణ కేంద్రంలోని మున్సిపాలిటీ ఆరవ వార్డులో టి యుఎఫ్ఐడిసి అంచనా ఒక కోటి రూపాయల నిధులతో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ...నియోజకవర్గంలో తొర్రూరు పట్టణాన్ని మోడల్ సిటీగా అన్ని హంగులతో పెద్ద పట్టణాలకు దీటుగా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని అన్నారు. అంతేకాకుండా తొర్రూరు పట్టణం అనేక తండాలు గ్రామాలతో విస్తరించి ఉండటంతో ప్రధాన నగరాలైన హైదరాబాద్, ఖమ్మం, వరంగల్, సూర్యాపేట, నర్సంపేట, మహబూబాబాద్, పట్టణాలకు కూడలి గా ప్రాధాన్యతను సంతరించుకోవడంతో అభివృద్ధి చేయాలనే ఆలోచన ప్రభుత్వం దృష్టిలో పడిందని విధివిధానాలు కార్యరూపం దాల్చబోతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ మంగళంపల్లి రామచంద్రయ్య, తొర్రూరు వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి, వైస్ చైర్మన్ జినుగు సురేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, విజయపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, మండల అధ్యక్షులు సంచు సంతోష్, నరేందర్ రెడ్డి, మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు,పార్టీ సీనియర్ నాయకులు,యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు..

## లారీ క్యాబిన్లో ఇరుక్కున్న డ్రైవర్లు ని 4 గంటలు రెస్క్యూ ఆపరేషన్ చేసి కాపాడిన కురవి

### ఎస్.ఐ గండ్రాతి సతీష్

మహబూబాద్ ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు నవంబర్ 13







రాత్రి 10 గంటల సమయం లో మహబూబాబాద్ నుండి బయ్యారం రోడ్ లో ఎదురెదురుగా డికొన్న రెండు లారీలు. తీవ్ర గాయలతో రెండు లారీ లో ఇరుకున్న ఇరు లారీల డ్రైవర్స్. క్రేన్స్, %జీజదీ% లు, గ్యాస్ కటర్స్ సహాయం తో ఇరు లారీ డ్రైవర్స్ ని కాపాడిన కురవి పోలీసు లు. గ్యాస్ కటర్స్ వాడాలి కాబట్టి, డీజిల్ ట్యాంక్ పగిలి ఉండి ఫైర్ కాకుండ ఉండుటకు ఫైర్ ఇంజిన్ రప్పించిన పోలీస్లు 4 గంటల రెస్క్యూ ఆపరేషన్ అనంతరం ఇరు లారీ డ్రైవర్స్ ని కాపాడి హాస్పిటల్ కి షిఫ్ట్ ట్రాఫిక్ క్లియర్ చేసిన కురవి %ూఱ% గండ్రాతి సతీష్, సిబ్బంది %ూఎ% శ్రీనివాస్, %ూఎ% హరిబాబు , %జూఎ% రమేష్ లు పోలీస్ సిబ్బంది స్పందించిన తీరుకు ధన్యవాదములు తెలిపిన తోటి డ్రైవర్స్, ప్రయాణికులు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి


### కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు, కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ చైర్మన్ జంపన్న ప్రతాప్

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్



విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని, కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఛైర్మెన్ జంపన ప్రతాప్ కోరారు. న్యూ బోయిన్ పల్లి గౌతమ్ మోడల్ స్కూల్ స్పోర్ట్స్ డే కార్యక్రమానికి జంపన ప్రతాప్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భముగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ... క్రీడలను క్రీడాకారులను ప్రోత్సహించేందుకు బోయిన్ పల్లి ప్లే గ్రౌండ్ ను అభివృద్ధి చేసినట్లు చెప్పారు. వచ్చే ఫిబ్రవరి లో తిరుమలగిరి మండల పరిధిలోని ప్రభుత్వ ప్రైవేట్ స్కూల్స్ విద్యార్థులకు వివిధ క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనేందుకు సన్నద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాతసకల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, బిఆర్ఎస్ నేత టీంకు గౌడ్, పాల్గొన్నారు.

## గుర్తూరు,అమ్మాపురం గ్రామాల్లో ఐ క్యాంపు నిర్వహించిన లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్



తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 13

పట్టణ కేంద్రానికి చెందిన క్యాంపు చైర్మన్ లయన్ మున్నూరు కోటయ్య, ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ అధ్యక్షులు చిదిరాల నవీన్ కుమార్ అధ్యక్షతన బుధవారం గుర్తూరు అమ్మాపురం గ్రామాలలో ఐ స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు చిదిరాల నవీన్ కుమార్ మాట్లాడుతూ ఈ స్క్రీనింగ్ క్యాంపులో 62 మంది వృద్ధులను పరీక్షించగా 16 మందికి కాటరాక్ట్ సర్జరీ అవసరమని తేలగా వీరిని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఆస్పత్రికి తీసుకెళ్లి ఆపరేషన్ చేయించి ఉచితంగా మందులు అద్దాలు ఇప్పించి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు.. అనంతరం తమ గ్రామాలకు వచ్చి ఉచితంగా పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ చేయిస్తున్నందుకు అమ్మాపురం, గుర్తూరు గ్రామాల ప్రజలు లయన్స్ క్లబ్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పిడీజీ లయన్స్ డాక్టర్ రాజేందర్ రెడ్డి తమ్మెర విశ్వేశ్వరరావు,తమ్మెర వీరభద్ర రావుతదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## కందికొండ జాతరలో ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలి

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళీధర్

కురవి(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 13



కార్తీక పౌర్ణమి శుక్రవారం జరగబోయే కందికొండ జాతరకు ముందస్తు ఏర్పాట్లపై బుధవారం కురవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రథమ చికిత్స కేంద్రంలో ఉదయం నుండి సాయంత్రం వరకు అనగా జాతర ముగిసే వరకు వైద్యపరమైన సేవలు అందించాలని, అత్యవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాలుగు క్యాంపులను ఏర్పాటు చేసినట్లు, అందులో వైద్యాధికారులను మరియు పారామెడికల్ సిబ్బందికి డ్యూటీలు వేసినట్లు ఆయన తెలిపారు. తదుపరి అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు పైన కురవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమీక్ష నిర్వహించి, టార్గెట్లను పూర్తి చేయుటలో ఎవరైతే వెనుకబడి ఉన్నారో అటువంటి సిబ్బందిపై చర్యలు తీసుకునేందుకు వెనకాడబోమని హెచ్చరించారు. అంతకుముందు డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ప్రమీల, స్థానిక వైద్యాధికారి డాక్టర్ విరాజితతో కలిసి కందికొండ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఇట్టి సమీక్ష కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ సారంగం, డాక్టర్ సుధీర్ రెడ్డి, డాక్టర్ లక్ష్మీనారాయణ, డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ప్రమీల, కొరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ విరాజిత, జిల్లా ఉపమాస్ మీడియా అధికారి ప్రసాద్, సి హెచ్ ఓ శ్రీహరి, సబ్ యూనిట్ అధికారి ఒబిలిశెట్టి రామకృష్ణ , పల్లె దవాఖాన వైద్యాధికారులు,కురవి ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.